# ద్రావిడ విశ్వవిద్యాలయంలో నవ నిర్మాణ దీక్ష ప్రతిజ్ఞ

**తేది:02.06.2017**

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని ఎన్‌టిఆర్ విగ్రహం ముందు వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది నవ నిర్మాణ దీక్ష ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు శుక్రవారం వర్శిటీ రెక్టార్ ఆచార్య జి. బాలసుబ్రమణియన్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్. పెంచలయ్యలు బోధన, బోధనేతర సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. 2022 సంవత్సరంలోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో 3 అగ్రగామి రాష్ట్రాలలో ఒకటిగా నిలవాలని, 2050లోపు ప్రపంచంలో అత్యుత్తన ప్రమాణాల రాష్ట్రం కావాలని, 2029లోపు దేశంలో అత్యుత్తమ రాష్ట్రం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రతిజ్ఞను ప్రతి ఒక్కరూ అనుకరించి ప్రతిజ్ఞ చేశారు.



